# స్నేహపాశం

రచయిత:
శ్రీ బొమ్మిరెడ్డిపల్లి సూర్యారావు

ఆమె యవ్వనంలో చాలా సౌందర్యవతి యనే చిహ్నాలు ఆమె ముఖంలో ఇప్పుడు కన్పిస్తున్నాయి. తల అక్కడక్కడ నెరసింది. లోపల కూర్చుని ఏవో చేరగుతూంది. ఆమె భర్త కేశవరావు ఆఫీసుకెళ్లిపోయాడు. ఆతని హృదయమంతా దుర్బలమైనటువంటి చెంచల భావాలతో నిండియుంటుంది. పూర్ణమ్మ కేశవరావుయొక్క విధవచెల్లెలు. లోపల పిల్లలకు తలలు దువ్వుతోంది.

3 గంటలైంది. ఎండ తీక్షణంగానే కాస్తోంది. వీధి గుమ్మంలో "అమ్మా" అని రెండుసార్లు ఎవరో కేకవేశారు. పూర్ణమ్మ తొంగిచూసి, "ముష్టివాడు, ఇన్ని బియ్యం పడేయమ్మా అన్నాది. లక్ష్మి బియ్యం పట్టుకు వెళ్లింది. ఆతడు కళ్లుమూసుకు గోడకు జారబడి కూర్చున్నాడు. ఆమె ఆతడ్నిచూసి "పాపం, ఎండ దెబ్బ తిన్నట్లున్నాది'' అంది మెల్లగా.

ఆతడొక బైరాగి. తెల్లటి శరీరం ఎండకి నల్లగా మాడినట్లు తెలుస్తోంది. పెద్ద జుత్తు, నూనె లేకపోవడంవలన జడలుగట్టిపోయింది. మీసాలు గెడ్డాం కలసి తెల్లగా దంతపు చెక్కలాగున్నాది. ఆ విశాలమైన కళ్లువిప్పి శాంతరసాన్ని వొలికించేడు.

లక్ష్మి బియ్యంవేసి వెళ్లిపోతూంటే, ఆతడు "ఆమ్మా కొంచెం దాహానికియ్యి, గొంతు కార్చుకుపోతోంది." ఆతడి హృదయం తడబడుతోంది. ఆమెని చూస్తూంటే విచిత్రమైనభావాలు కలుగుతున్నాయి. ఏదో ఆలోచిస్తూ, ఒకసారి ఆతనికేదో జ్ఞాపకంవచ్చినట్లు తలపంకించి, చిరునవ్వునవ్వేడు.

ఆమె తెచ్చిన నీళ్లుత్రాగి నిట్టూర్పు విడిచేడు. "అమ్మా, నీకన్నవారిది విజయనగరమేనా" అన్నాడు ధైర్యంగా, ఆమెకు ఆశ్చర్యం అనుమానం కలిగింది. తన వూరువాడేమో అనుకుంది. ఆతడు, "నీపేరు లక్ష్మి. మహారాజావారి కాలేజీలో ఇంటరుక్లాసు చదువుకున్నావు" అన్నాడు.

ఆమె నిలువునా స్థంభించిపోయింది. ఆమెకు ఆశ్చర్యం వేసింది. ఈ ముష్టివాడికి తనసంగతి ఎలాతెలిసిందో అనుకుంది. ఆతని, కళ్లల్లోంచి వెలువడుతూన్న దివ్యతేజస్సును ఆమె చూడలేకపోయింది. ఆమెకు కొంచెం భయంవేసింది. తన్నెవరయినా కనిపెడుతున్నారేమో ననుకుని, నాలుగుప్రక్కలా చూసింది ఎవ్వరూలేరు. "చూస్తేం భయమేం? ఇదేం దొంగతనమా, ఇంకోతనమా కాలం తప్పిన ముష్టివానితో మాట్లాడుతుంటే తప్పా" అనుకుంది.

"మీరెవ్వరో తెలుసుకోవచ్చా?" ఆతడు తన ప్రశాంతమైన కళ్లతో ఒక చిరునవ్వునవ్వేడు. "నీ కాలేజీ లైఫ్ జ్ఞాపకంతెచ్చుకో, నీక్లాసులో సూర్యాన్నెరుగుదువా? జ్ఞాపకం ఉందా?"

"సూర్యానివా? ఇదేమిటీబైరాగివేషం? అవును నువ్వు నిజంగా సూర్యానివే అదుగో ఆకళ్లే చెబుతున్నాయి. సూర్యం ఏం ఇలా మారిపోయావ్. రా, లోపలికొచ్చికూర్చో." ఆతనిని సావిట్లో, కుర్చీమీద కూర్చోబెట్టి "సూర్యా ఇలా మారిపోయావేం, ఎవరో ముష్టివాడనుకున్నా!" అన్నాది ఉత్సాహంగా. "ఇప్పుడు కానా ఏమిటి? లక్ష్మి మన స్టూడెంటు లైఫ్ ఎంత హాయిగా ఉండేది. తరువాత నేను సంసార సాగరంలో బడి, నా మనస్సును అనేకచింతలకు లోబరచేను. నా భార్య నన్ను మోసపుచ్చింది. నా హృదయం చాలావరకు ఆవేదనపొందింది. అప్పటినుంచి నాకు విరక్తిభావం కలిగి, ఈవిధంగా స్వేచ్ఛావిహారం చేస్తున్నాను. లక్ష్మి ఎలా మారిపోయావు నువ్వు, పోల్చుకోలేకపోయాను సుమా" అన్నాడు.

"మారిపోయాను. చిన్నప్పుడు నాకుండే అందంఅంతా పోయింది. కాలేజీ విద్యార్థులు నావెంటబడేవారు. వాళ్లనిచూస్తే అసహ్యంవేసేది. కాని నీ నిర్మలహృదయం చూస్తే ముచ్చటేసేది, నీ స్నేహం లభించినందుకు ఆనందం కలిగేది. అప్పుడున్న అందమంతా పోయింది!" అన్నాది.

"వెఱ్ఱితల్లీ, సౌందర్యం శాశ్వతమా, ఏవయస్సుకు తగిన సౌందర్యం ఆవయస్సుకు కల్పించేడు. అంతేకాని ముసలితనంలో, యవ్వనసౌందర్యం రమ్మంటే వస్తుందా? ఎంత కృత్రిమశోభ తెచ్చిపెట్టుకుంటే మాత్రం?"

"ఆహా! సూర్యం, నీ గంభీర హృదయంనుంచి వెలువడే ప్రతిభావంలోంచి ఒక్కొక్క వేదాంతం నే గ్రహిస్తున్నాను. ప్రశాంతమైన ప్రకృతి కళను ప్రతిబింబించే నీ ముఖవర్చస్సుకు నా హృదయంలోంచి నమస్కరిస్తున్నాను. సూర్యం, నిన్నుచూస్తుంటే నాకదోలాగుంది. ఎలాగుందో చెప్పలేను. ఎప్పుడు మన కాలేజీవిషయాలు జ్ఞాపకానికివచ్చినా, నువ్వు మొదట వచ్చేవాడు. నా ఆనందంకు మేరలేకుండేది. ఈవిషయాలన్నీ మావారితో చెప్పేదాన్ని ముచ్చటగా. ఆయన వినడానికి విసుగుకొనేవారు. సూర్యం, నువ్విలాగవుతావని, మనం ఇలా కలుసుకుంటామని ఎవ్వరనుకున్నారు. నిన్నుచూస్తుంటే నాకెంతో ఆనందంగా ఉంది."

ఇంతలో కేశవరావు వచ్చేడు, ఆమె ఆఖరుమాటవిన్నాడు. ఆతనికి కోపం హెచ్చుతోంది. ఆమె "ఈతడు నేనూ చిన్నప్పుడు చదువుకున్నామండీ" అని చెప్పబోయింది. ఆతడు పండ్లు పటపట కొరికేడు. ఆబైరాగిని ఒక్కటికొట్టి తోసేశాడు. ఆతని నుదురుకు దెబ్బ తగిలింది. రక్తం చిమ్మింది. "వెధవకి అంతే కావాలి" అన్నాడు కేశవరావు. లక్ష్మి కళ్లంట నీళ్లు తిరిగేయి.

"ఛీ పాడులోకం, దుర్బలసంఘం! అయ్యో నువ్వుకొట్టి సాధించింది. ఈ భౌతికశరీరాన్నిగాని హృదయాన్ని లొంగదీయడం నీచేత కాదు. జ్ఞాతిరూపుదాల్చిన ఈ ప్రేమపాశాన్ని తెంపడానికి నీకు శక్తిలేదు. కామం, క్రోధం, అనుమానం మొదలయిన తుచ్ఛభావాలతో నిండియున్న నీ సంకుచితహృదయంతో మా నిర్మలస్నేహభావంతో కూడిన ప్రేమవాహి

నీన్ని చూడలేవు. లక్ష్మిలోఉండే మాతృత్వాన్ని గ్రహించలేవు."

లక్ష్మి "సూర్యం, నానుంచి నీ కెన్ని కష్టాలువచ్చాయి. క్షమించు," అని కన్నీరు కార్చింది.

ఆతడు జాలిగా చూసేడు. "సెలవమ్మా మళ్లీ కనబడతాను" అని వెళ్లిపోయాడు.

పూర్ణమ్మ చూస్తూ ఆశ్చర్యపోయింది. "ఏమిటిదంతా" నన్నాది. సర్వం లక్ష్మి చెప్పింది.

ఆమె కళ్లల్లో ఆ సాధు ఆమె జీవితాంతమువరకు కాపురంచేసేడు.


## చేతిపనుల వర్తక రహస్య బోధిని

సబ్బులు, సెంటులు, పరిమళతైలములు, బాణసంచ, అత్తరు, పన్నీరు, పిప్పరమెంటు, మందులు మొదలగునవి సులభముగా తయారుచేయు పరిశ్రమలు 500 గలవు. ధర 1 రూపాయి, పోస్టుఖర్చులు 5 అణాలు.

కొక్కోకము

స్త్రీ పురుష రహస్యములు 64 చిత్రపటములతో 302 పేజీలుగల పెద్ద పుస్తకము. ధర రు 1-0-0. పోస్టుఖర్చు రు. 0-5-0 లు. ఇందులో స్త్రీపురుష శృంగార రహస్యములు, శయ్యాగృహ మర్మములు గలవు.

దాంపత్య మర్మములు

పడకటింటిముచ్చటలు, రతిసంబంధమయిన అనేక మర్మవిషయము లిందు గలవు. 9 పటములలో 102 పేజీలు గల పెద్దపుస్తకము. ధర రు. 0-8-0. పోస్టుఖర్చులు 0-5-0. కొక్కోకము, దాంపత్యమర్మములు ఒకేదఫా రెండుకొనిన పోస్టుఖర్చులతో రు. 1-12-0.

మహారాజ పుస్తకశాల

అరుణాచలమొదలి వీధి, 18 బీటు, మద్రాసు.



## ఉచిత కానుక పొందుడు!

అపూర్వ అవకాశం

పారిస్ బంగారం (రిజిస్టర్డ్) కొనండి. శాస్త్రీయంగా అసలు బంగారంగావుంటుంది. ఔన్సు ($2\frac{1}{2}$ తులాలు) 1 కి రూ 6, 2 ఔన్సులు 10 రూపాయలు ఒక పౌను (16 ఔన్సులు) 72 రూపాయలు చొప్పున అమ్మబడును. ఆభరణాలుకు, గడియారపు కేసస్‌కు, పెన్ నిబ్బుకు వగైరా వాటికి బంగారంతో కలిపిగాని ప్రత్యేకంగాను చేయించుకోవచ్చును.

తృప్తికరంగా లేకపోతే డబ్బు వాపసు చేయబడును. ఇప్పుడే ఒకఔన్సు లేక రెండు ఔన్సులు పారిస్ గోల్డుకు ముందుగా పెద్ద ఆర్డరు యిచ్చేముందు యివ్వండి మీకే తెలుస్తుంది.

తక్షణమే ఆర్డరుయిచ్చి ఉచిత కానుక పొందండి. ఇంగ్లీషులో కాని ఫ్రెంచిలో కాని వ్రాయండి.

స్థానిక ఏజంట్లు కావాలి.

*Sole-Distributors :*

**HOUSE OF COMMERCE,**
**4/1, Shilloing Road, GAUHATI.**


## కథకులకు మనవి

కథాంజలికి కథలు పంపేవారు రెండు పుటలకు ఎక్కువలేకుండా వుండేలాగ చూడాలి. కథలు తప్ప వ్యాసాలు ప్రకటింపబడవు. కథలు సమాజ జీవనానికి సంబంధించినవిగా వుండాలి. సీరియల్ కథలు వేయబడవు.

—మేనేజరు.